

[ అదో ఆఫీసు గది. గోడపై దేశనాయకుల ఫోటోలు వేలాడబడి ఉంటాయి. వాటి క్రిందుగా నేటి సందేశాలు—"ఎవాయిడ్ లూజ్ టాక్—వర్క్ హార్డ్", "క్రమశిక్షణే నేడు శ్రీరామరక్ష" అంటించి ఉంటాయి.

రూములో హెడ్ క్లర్క్ టేబిల్. టేబిల్‌పై ఇన్, ఔట్ ట్రేలు, కాలింగ్ బెల్, ఫైల్సు ఉంటాయి. హెడ్ క్లర్క్ టేబిల్ ముందుగా, జూనియర్ గుమాస్తా బుద్ధావతారం సీటు, సీనియర్ గుమాస్తా లోకనాథం సీటు పక్కపక్కనే ఉంటాయి. లోపలి గదిలోనికి వెళ్ళేందుకు డోర్ కర్టెన్ ఉంటుంది. దానిపైగా అక్కౌంటెంట్ అని ఓ చిన్న బోర్డు ఉంటుంది. హెడ్ అక్కౌంటెంట్ శ్రీ గరళ అయ్యంగారు లోపలి గదిలోనే ఉంటూంటారు.

స్టేజీపై పార్టిషన్ గదిలో ఆఫీసరు చక్రపాణి ఉంటూంటాడు. ఆ గదిలో ఆఫీసరు టేబిల్, విజిటర్స్ కుర్చీలు, టేబిల్‌పై కాలింగ్ బెల్, ఫోను, ఆఫీసర్‌కు ఉండవలసిన హంగామా అంతా ఉంటుంది. పార్టిషన్ గదిలోనికి, ఆఫీసు రూమ్‌కు మధ్య డోర్ కర్టెన్ ఉంటుంది.

తెర లేచేటప్పటికి—

ఆపసోపాలతో హెడ్ క్లర్క్ ఆంజనేయమూర్తిగారు మాటి మాటికి చేతి వాచీ చూసుకుంటూ, లూజ్ పాంటును పైకి ఎగతీసుకుంటూ, చంకలో ఫైల్‌తో పరుగుల పైన వస్తాడు...

టేబిల్‌పై నున్న అటెండెన్సు రిజిష్టరును చకచక తిప్పి, సంతకం చేసేందుకు జేబులో పెన్ చూసుకుంటాడు. ఉండదు. జేబులో కంగారుగా వెదుకుతాడు. టేబిల్ డ్రాయర్‌లో చూస్తాడు. ఉండదు. చేతి వాచీ చూసుకుంటూ, మాటి మాటికి 'అయ్యో! అయిపోయింది! అయ్యో అయిపోయింది' అంటూ కాలు కాలిన పిల్లిలా గంతు లేస్తుంటాడు. ప్యూన్ సింహాద్రి చీపురుకట్టతో లోనికి వస్తాడు. ]

సింహాద్రి: ( చీపురుకట్టతో పాటు చేయెత్తుతూ ) గుడ్ మార్నింగ్, హెడ్ క్లర్కు సార్!

ఆంజ: ( ఆయాస పడుతూ ) నీ గుడ్ మార్నింగ్ తగలెయ్య! పొద్దున్నే చీపురు ఎత్తుతావేమిట్రా, అంట్ల వెధవా! దింపు! దింపరా అంటే ! !

సింహాద్రి: అన్ని గదులూ ఊడ్చేశాను, సార్!

ఆంజ: ఆఘోరించావు కానీ, నా... నా పెన్ చూశావటరా! ! !

సింహాద్రి: మీ పెన్నా, సార్! అదే వచ్చని బాడీ, నల్లటి కాప్, ఎర్ర సిరా ...

ఆంజ: అవున్రా. అదే, అదే! చూశావా, బాబూ?

సింహాద్రి: నిన్న మీరు రాస్తుండగా చూశాను, సార్!

ఆంజ: అంట్ల వెధవ, అంట్ల వెధవ! చూశాడట, చూశాడు. ( వాచీ చూసుకుని ) అయ్యో! అయ్యో! టైమ్ అయిపోతున్నదిరా! టైమ్ అయిపోతున్నది.

సింహాద్రి: ( కంగారుగా ) ఎవరికి, సార్! ఏమిటి, సార్, అలా అయిపోతున్నారు? సార్, సార్! మిమ్మల్నే . . .

ఆంజ: ఛీ! వెధవా! పెన్ తెచ్చి ఏడువురా అంటే! ( వాచీ చూసుకుని ) అయ్యో! అయ్యో! అయిపోయింది! అర నిమిషం ఉంది. . .

సింహాద్రి: దేనికి, సార్! ! !

ఆంజ: 10 గంటలకు అర నిమిషం ఉంది. అటెండెన్సు రిజిష్టర్‌లో సంతకం వెయ్యాలిరా, వెధవా! పెన్నురా. . . పెన్ను. . .

సింహాద్రి: ఓస్! అందుకా? అయితే, ఇదుగోండి. ( తన దగ్గర పెన్ తీసి ఇస్తాడు. )

ఆంజ: ( ఆదుర్దాగా పెన్ తీసుకుని, 'అవుర' 'అవురు' మంటూ సంతకం చేసి )

నాటిక

# ఉద్యోగ పర్వం

-సి. వి. ఆర్. రెడ్డి

అమ్మయ్య! రామచంద్రప్రభూ! రిజిస్టర్‌లో కరెక్టుగా 10 గంటలకు సంతకం పడేశాను.

సింహాద్రి: ఇక ఈ వేళకు ఫరవాలేదు.

ఆంజ: (సీట్లో కూర్చుంటూ) ఆహారింపాలి కాపీ, వెళ్ళి, కొంచెం పద్ధతిగా కొట్టుకెళ్ళి రెండు కప్పులు పుట్టించుకు రా!

సింహాద్రి: (వాచీ చూసుకుంటూ) 10 గంటలు అయిపోయింది, సార్! నా డ్యూటీ అయి పోయింది. వెళ్ళాలి.

ఆంజ: ఛీఛీ! రోజు రోజుకూ డిసిప్లిన్ తప్పి పోతున్నది. ఊం. . .వెళ్ళు. . . వెళుతూ వెళుతూ, ఆ క్లబ్బులో న్యూస్ పేపరు ఉంటుంది...దాన్నైనా తెచ్చి ఊరేగు.

సింహాద్రి: (విసురుగా లోపలికి వెళ్ళి, న్యూస్ పేపరు తెచ్చి ఆంజనేయులు టేబిల్‌పై విసిరేస్తూ పెట్టుతూ) 10 గంటలకు ఆ టెంపర్లో దస్కతు పెట్టటమే డిసిప్లిన్ కాదు, సార్! 10 గంటల ముందే పని చేయాలి. పేపరు చదవకూడదు. అదీ డిసిప్లిన్ (విసురుగా వెళ్ళిపోతాడు.)

ఆంజ: అరె ఏ! అంట్లు వెధవ! వస్తా... వాకు... వాకు ... ఏటలు ... వెధవన్నర! విన్నా. . . విన్నా. . .

సింహాద్రి: ఏమీ చెయ్యలేరు, సార్! కాలం మారింది. (వెళతాడు.)

]"గుడ్ మార్నింగ్, సార్!" అంటూ, బుద్ధావతారం ప్రవేశిస్తూనే నమస్కార బాణం వదులుతాడు. బుద్ధావతారం నిజంగా బుద్ధావతారం. తాబేలు నడక! మాటకానీ, చేతకానీ అతినెమ్మది.]

ఆంజ: (పేపర్ చూస్తూ) ఊం, ఏమయ్యో, భూతద్దాల బుద్ధావతారం! ఇప్పుడు టైమ్ ఎంతో తెలుసా? (అవతారం తల ఊపుతాడు.) ఇదిగో వాచీ, నీవే చూడు—10 గంటలు పది నిమిషాలు అవుతోంది. అంటే టెన్ మినిట్స్ లేట్! ఇట్ ఈజ్ బాడ్! టూ బాడ్!

బుద్ధా: సా. . .ర్. . . (ఏదో చెప్పబోతాడు)

## పాత్రలు

| | | |
|---|---|---|
| చక్రపాణి | — | ఆఫీసర్ |
| పైగర్ అయ్యంగారు | — | హెడ్ అకౌంటెంట్ |
| 'అయ్యో' ఆంజనేయులు | — | హెడ్ క్లర్కు |
| ప్రసారం ఉరఫ్ భూతద్దాల బుద్ధావతారం | | జూనియర్ గుమాస్తా |
| లోకనాథం | — | సీనియర్ గుమాస్తా |
| ద్వారరి | | ? |
| పన్నీర్‌దాస్ | — | ప్యూను |
| సింహాద్రి | — | స్వీపర్ |

ఆంజ: (పేపరు చదువుకుంటూ) హే, హెచ్. హో ఎక్స్ [illegible] రిజిస్టర్‌లో [illegible]! [illegible] ముందేంటి . .

బుద్ధా: సారీ, సార్! సార్, ఇది ... (కాగితా న్నొకదాన్ని ఇస్తాడు.)

ఆంజ: (చటుక్కున అందుకుంటూ) ఏమిటి! ఏమిటిది? లీవా? నో లీవ్! నో గ్రాంట్! ఊం. వెళ్ళు! వెళ్ళి, నీ పని చూసుకో. పో!

బుద్ధా: (కదలకుండా) సార్!

ఆంజ: (పేపరు చూస్తూ) చెప్పానుగా! నో లీవ్... నో గ్రాంట్!

బుద్ధా: (మెల్లగా) పన్ను పీకించుకోను పోవాలి, సార్!

ఆంజ: (ఆశ్చర్యంగా) పన్నా? మొన్ననే పెళ్ళి చేసుకున్నావు! అప్పుడే ఏమొచ్చింది పంటికి?

బుద్ధా: (తొణకకుండా, అమాయకంగా) రాత్రి కదిలింది, సార్!

ఆంజ: (వ్యంగ్యం చేస్తూ లాయర్ ప్రశ్నలు వేసే విధంగా) రాత్రే పన్ను ఎందుకు కదిలింది?

బుద్ధా: చెంప మీద కొట్టింది, సార్. . .!

ఆంజ: ఎప్పుడు కొట్టింది? ఎందుకు కొట్టింది?

బుద్ధా: పాలగ్లాసిచ్చేటప్పుడు! చేయి పట్టుకున్నందుకు!

ఆంజ: (పేపరు చూస్తూ, 'లాయర్ ధోరణిలో') ఏ చేయి పట్టుకున్నందుకు?

బుద్ధా: గ్లాసిచ్చిన చేయి పట్టుకొన్నందుకు. . .

ఆంజ: అంతగా ఎందుకు పట్టుకున్నావు?

బుద్ధా: మల్లె పూలు పెట్టుకొంది! తెల్ల చీర కట్టుకొంది!

ఆంజ: కట్టుకుంటే?

బుద్ధా: ఈ చేయి ఆ చేయని పట్టుకున్నాను.

ఆంజ: ఆ చేయి ఏమిటి? ఈ చేయి ఏమిటి?

బుద్ధా: ఆ చేయి నా భార్యది! ఈ చేయి నా మరదలిది?

ఆంజ: (చటుక్కున ఉలిక్కి పడి, పేపరు మూసి వేస్తూ) అంటే, అంటే. నీ మరదలి చేతిని... అరె భడవా! (మరింత సీరియస్‌గా) ఎందుకు పట్టుకున్నావు?

బుద్ధా: నిన్న సాయంకాలం నా భార్య పెట్టుకున్నవి మల్లె పూలు, కట్టుకున్నది తెల్ల చీర! రాత్రికి నా మరదలూ మల్లె పూలూ పెట్టుకుంది. తెల్ల చీర కట్టుకుంది, సార్. . .

ఆంజ: అయితే!

బుద్ధా: పాలగ్లాసిచ్చే టప్పుడు ఈ పూలు ఆ పూలనీ, ఈ చీర ఆ చీరనీ, ఈ చేయి ఆ చేయనీ, ఈ గాజులు ఆ గాజులనీ పట్టుకొన్నాను, సార్! పట్టుకొన్నానా? గాజులు ఘల్లు మన్నాయి! చెంప చెళ్ళుమంది, ('అబ్బా!' అంటూ చెంప పట్టుకుని) రూటు రివర్సు అయిందని అప్పుడు తెలిసింది, సార్!

ఆంజ: ఖర్మ. పెళ్ళి చేసుకుని పది నెలలు కావస్తుంది! నీ రూటేదో నీవు తెలుసుకో లేకపోతే, బండి నేలా నడుపుతావయ్యా!

బుద్ధా: అద్దాలు పెట్టుకో లేదు, సార్!

ఆంజ: ఓ. అదీ కథ! భూతద్దాలు తగిలించుకోకుండా తలు పేదో తాళం ఏదో తెలుసుకో లేని వాడివి, ఆ అద్దాలు పెట్టుకుని కదటయ్యా, పట్టుకొనే చెయ్యేదో పట్టుకొని చచ్చేది. . .? ఇంతకూ నీ అద్దాలేవి?

బుద్ధా: ఆ వెధవన్నర వెధవ ఆంజనేయులు గాడు...

ఆంజ: (అసను అనుకొని) ఏయ్. . . ఏయ్. . . విన్నా! ఏమిటిది?

బుద్ధా: సారీ, సర్! వెధవన్నర మా బామ్మర్ది ఆంజనేయులు, సార్! "ఫాస్టు బౌలింగ్ ఏమిట్రా బామ్మర్దీ?" అని, క్రికెట్ కామెంటరీ వింటూ అడిగితే, "ఇదిగో ఇలా!" అని క్రికెట్ బాలుతో వాడు నా కళ్ళద్దాలు పగల గొట్టాడు!

ఆంజ: (సీరియస్‌గా) అయితే, ఇప్పుడేమంటావు?

బుద్ధా: ప్రస్తుతం అర్జెంటుగా కదిలిన పన్ను పీకించుకోవాలి. ఆ తరవాత సాయంకాలం లోగా ఎమర్జెంటుగా కంటికి అద్దాలు కట్టించుకోవాలి, సార్! అందుకని ఈ రోజు లీవు. . .

ఆంజ: నే నప్పుడే చెప్పాను! నో లీవ్. . . నో గ్రాంట్! వెళ్ళి పని చూసుకో, పో! అంటూ లో అరియంట్ క్లియరెన్సు పీకి

బుద్ధా: ఎస్, సర్! ( బుద్ధావతారం నెమ్మదిగా తాబేలు నడకతో వెళ్ళి కుర్చీలో కూర్చుని, ఫైల్ ఒక దాన్ని తీసుకుని కళ్ళకు దగ్గరగా ఉంచుకుని చూస్తుంటాడు. )

ఆంజ: ( ఆఫీసర్ రూమ్‌లో ఫోను మోగుతుంది. ఆంజనేయులు లూజ్ పాంట్ పైకి తీసుకుంటూ లోనికి వెళ్ళి రిసీవర్ తీసుకుంటూ ) హల్లో! హెచ్. సి. ఆంజనేయులు స్పీకింగూ! ఎస్సు! ఎస్సయ్యా ఎస్సు! ఆ ఆఫీసే! హూవ్ డు యు వాంటూ? అసలు హు ఆర్ యూ?

( రిసీవర్‌లో ఖంగుని కంఠం— "నే నయ్యా! అయ్యో,అయ్యో! ఆంజనేయులేనామాట్లాడేది?")

ఆంజ: (తొట్రుపాటుతో) అయ్యో, అయ్యో, తపిరా, చౌదరిగారూ! నమస్కారం, నమస్కారం. ఎప్పుడు వచ్చారు ఊరి నుంచి? ఎక్కడి నుంచి మాట్లాడటం?

చౌదరి కంఠం:( ఫోనులో ) ష్! నా కాల్చే ఫైవ్ లేదు. సాయంకాలం మరలా సర్కారుకు వెళ్ళాలి.పాయింటుకు రా...మీ ఆఫీసరుగా రింకా రాలేదా?

ఆంజ: చక్రపాణిగారేనా! రూటు ఇన్స్‌పెక్షన్‌కు వెళతా నని నిన్న చెప్పారు. బహుశా ఆలస్యంగా రావచ్చు. ఏమన్నా విషయమా?

చౌదరి: హెడ్ అక్కౌంటెంట్ అయ్యంగారు వచ్చారా?

ఆంజ: ఎవరూ? అయ్యంగారేనా? వారు ఆఫీసు ముఖం చూపి ఆరు రోజులైంది. వారి కేమండి! మీకు తెలియదనుకుంటాను,చక్రపాణిగారు మన అయ్యం గారి కుమారుడే!

చౌదరి: ఇష్! నా కన్నీ తెలుసు లేవయ్యా! పాయింటుకు పాయింటు వెయ్యకు! ఈ రోజు అయ్యంగారు వచ్చాడా, లేదా!

ఆంజ: ఇంకా వచ్చినట్టు లేదు. చూసి వచ్చేనా?

చౌదరి: ఏమీ వద్దు. నేనే వస్తున్నాను.

( ఫోను పెట్టి వేసిన శబ్దం. )

ఆంజ: ( రిసీవర్‌ను తీసుకునే ) అల్లో, అల్లో! మిమ్మల్నే!

( 'ఇష్' అంటూ పెట్టేస్తాడు. )

( మెల్లగా ఆఫీసు రూమ్ లోనికి వచ్చి, బుద్ధావతారం టేబిల్ దగ్గరకు వెళతాడు. బుద్ధావతారం తన పనిలో తాను ఉంటాడు. )

ఆంజ: (అనునయంగా) ప్రసాదం బాబూ! బాబూ, ప్రసాదం, విన్నే...

బుద్ధా: ( తల ఎత్తి ) వన్నేనా, సార్, పిలిచారు?

ఆంజ: విన్నే, బాబూ!చూడు, బాబూ! మన చౌదరిగారు వస్తున్నారు. వారి ఫైనల్ బిల్లు తాలూకు ఫైలు ఏమైంది, బాబూ?

బుద్ధా: ఉండండి. ( డ్రాయర్ లోని డైరీని తీసి చూస్తాడు. డైరీని చూస్తూ కథ చెపుతూ న్నట్టు ) పది రోజుల క్రితం, అనగా 14 వ తేది ఈ టేబిల్ నుంచి బయలుదేరి 16 వ తేదీ సాయంకాలం ఆ మీ టేబిల్ పైకి చేరుకుంది. మీ టేబిల్‌పై రెండు రోజులు ఏకాంత సేవ చేసి, 18 వ తేది సాయంకాలం, 17 వ తేదీ సంతకంలో హెడ్ అక్కౌంటెంట్‌గారి టేబిల్ పైన వాలింది. అక్కడ రెంచు రోజులు పోస్టుమార్టెం చేయించుకుని 22 వ తేది ఆఫీసర్ గారి టేబిల్‌పైకి చేరిందని క్లాస్ ఫోర్ రాజన్న చెప్పిన సువార్త! కానీ, ఆ తేది నుంచి సదరు ఫైలు వత్తా కనిపించటం లేదని, ప్యూన్ పన్నీరుదాస్ చెప్పిన మరో విషాద వార్త! ఇది చౌదరిగారి ఫైలు యాత్ర అంతే, సార్! ( డైరీని మూసి వేసి ఫైలులో తల దూర్చి చూస్తూంటాడు.)

ఆంజ: ( నుదురు కొట్టుకుంటూ ) అయ్యో, అయ్యో ఖర్మ! అడక్క అడక్క నిన్ను అడిగాను. . . ( వచ్చి కుర్చీలో కూర్చుని వాచీ చూసు కుంటాడు.)పదిన్నర కావస్తుంది!ఇంకా లోకనాథం రాలేదేం! ( లోకనాథం స్టైలిష్‌గా వస్తాడు.)

లోక: నో, సార్!ఎగ్జాక్ట్‌ల్లీ పది ఇరవై అయిందు!సారీ,సార్! బస్సు మిస్సయింది, సార్. (అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేస్తాడు.)

ఆంజ: నిన్నకూడా బస్సు మిస్సయిందన్నావు?

లోక: లేదు, సార్, నిన్న నేను బస్సును మిస్సయ్యాను సార్! ( హుషారుగా వచ్చి తన కుర్చీలో కూర్చుంటాడు.)

లోక: ( ప్రసాదం భుజం తట్టుతూ ) అరే, ప్రసాదం నిన్న 'షోలే' చూశానురా!అందులో అంజాద్‌ఖాన్.. అరె అరె ఏం ఏక్టింగురా. వండర్ మె థండర్!

ఆంజ: ( ముళ్ళమీద కూర్చున్నట్టు ) బాబూ, లోక నాథం! నిన్న చెప్పిన ఫైలు విషయం. . .

లోక: ( తేలికగా ) జగన్నాథం సీనియారిటీ కేసే కదా! చూస్తున్నాను, సార్!

ఆంజ: పది రోజుల్నుంచీ చూస్తున్నాననే చెప్తున్నావు కొద్దిగా ఈ రోజైనా ఆ ఫైలుకు విముక్తి ప్రసాదించు, బాబూ!

లోక: వాకూ పదిహేన్సు పర్వమంది! ఏది అర్జెంట్ నాకూ తెలుసు, సార్! అంతగా కావాలంటే ఆ ఫైలిస్తాను, మీరే చూసుకోండి!


( ప్రసాదంతో, హుషారుగా ) ఆ తరవాత సినిమా హాలు దగ్గర మన పాత లేడీ టైపిస్టు అంబుజం కనబడిందిరా! వండర్ మె థండర్! అది ఎంతగా మారిపోయిందిరా! పైరాబామలా తయారై వచ్చింది.

ఆంజ: ( గొణుగుకుంటూ ) బాబూ, లోకనాథం! సీటు అరియర్ రిపోర్టు! ఆదే పెండింగ్ పేపర్సు..

లోక: ( విసుగ్గా ) ఛ! ఛ! ఏమిటి, సార్! ఎప్పుడూ పెండింగ్ పేపర్సా. అరియర్ రిపోర్టులూ! పెండింగ్ పేపర్ల లెక్క అంకెల్లో కావాలా? తూకం కిలోల లెక్కలో కావాలా? అంకెల్లో అయితే సుమారు 250 పైన తూకంలో కావాలంటే తరవాత చెపుతాను. ( ప్రసాదం టేబిల్ దగ్గరకు వచ్చి) ఆ మరిచా, అంబుజంతోబాటు మన గురుడు గుర్నాథం కూడా కనబడ్డాడు. వాళ్ళ ఆఫీసులో ఒ. టి. ఎ మస్తుగా ఇస్తున్నారట. మన ఆఫీసూ ఉంది! ఓటీ లేదు, మట్టీ లేదు. నీ వేం అంటావురా, ప్రసాదం.

( బుద్ధావతారం తాపీగా తలఎత్తి ), "నేనా!" ఎదురుగా ఉన్న గోడపైకి చూపించి, "అలా చూడు!"

ప్రసాదం: చూశావుగా! తెలుగులో—"కబుర్లను కట్టి పెట్టు, కష్టించి పని చేయుము" . . . ఇంగ్లీషులో—"ఎవాయిడ్ లూజ్ టాక్, డూ యువర్ వర్క్". . . అని అంటారు (అని తన ఫైలును చూసుకుంటుంటాడు.)



లోక: ( చిరాకుగా ) నీ లాంటి బుద్ధావతారాలు ఉండబట్టే ఆఫీసు ఇలా వెలిగి పోతున్నాయి.

( వెళ్ళి కుర్చీలో కూర్చుని, ఫైలు ఒకదాన్ని తీసుకుని టపీమని టేబిల్ పై కొట్టుతాడు. )

ఆంజ: బాబూ, లోకనాథం, విన్నా!

లోక: ( చిర్రుగా ) ఊఁ చెప్పండి. వింటున్నాను! నీ దగ్గర పెండింగ్ పేపర్స్ చాలా ఉండిపోయాయి, బాబూ!'' అంటారు. అంతేనా! ఉండి పోతాయండి! ఉండక ఏం చస్తాయి!

ఆంజ: ఈ రోజు అరియర్ రిపోర్టు ఇవ్వాలి. అందుకని.

లోక: మాస్టారూ! నేను మరలా చెపుతున్నాను రోజుకు పది పేపర్ల కన్న ఎక్కువ పుట్అప్ చేయలేను. అంతగా కావాలంటే స్టాండర్డ్స్ చూసుకోండి! పెండింగ్ పేపర్స్ అని అంటే కాదు, సార్, పని జీతంకూడా ఇవ్వండి! పని చేయించుకోండి! ఆఁ. అంతే!

ఆంజ: పని జీతమా. . .?

బుద్ధా: పని జీతం అంటే, పరిభాషలో ఒ. టి. ఎ. అని అర్థం, సార్! ''ఆఫీసుకు వస్తున్నందుకు మట్టుకు నెల జీతం, ఆపై పని చేయాలంటే పని జీతం'' అని ఉద్యోగపర్వం, ఓల్డ్ ఎడిషన్, ప్రథమాధ్యాయం, ప్రథమ సూత్రం చెపుతూన్నది! అవునా, లో. . . కో!

లోక: అరె, ప్రసాదం! నీవు జూనియర్‌వు. నన్ను 'లో




కో' అని పిలవ వద్దని నీ కెన్నో మార్లు చెప్పాను . . . ( ఓ ఫైలును చూస్తూ ) ఇదేమిటి? "ప్లీజ్ స్పీకు!" సార్. . . హెడ్ క్లర్కు సార్! ఇదేమిటి? పెట్టిన ఫైళ్ళు పదహార్లైతే— ఆరు ఫైళ్ళపై "ప్లీజ్ స్పీక్!", నాలుగు ఫైళ్ళపై "డిస్కస్ విత్ ఫైల్" ... ఇదేమిటి, సార్! మీ ముందే కూర్చుని చస్తున్నాంగా, మరల ఫైల్లో స్పీకటం ఏమిటి? ఇలా స్పీకటా లతో మీరు ఫైళ్ళను నానేస్తుంటే పేపర్లు పెరక్క చస్తాయా? ( లేచి లోపకి వెళతాడు ).

ఆంజ: ( లోకనాథం వెళ్ళగానే ) ఖర్మ! ఇలాంటి వాడు ఆఫీసుకు ఒకడు ఉంటే చాలు! ( చిరాకుగా ) ప్రసాదం... ప్రసాదం... బాబూ, బుద్ధావతారం!

బుద్ధా: ( ఉలిక్కి పడి ) నన్నేనా, సార్?

ఆంజ: అవు న్నాయనా! ఫైళ్ళ పై పడి సాము చేస్తున్నావు కానీ, ఎఫీషియన్సీ మీద మంత్లీ రిపోర్టు, వీక్లీ స్టేట్ ఆఫ్ వర్క్ రిపోర్ట్ తయారు చేశావా, బాబూ!

బుద్ధా: లేదు, సార్!

ఆంజ: ( చివుక్కున లేస్తూ ) లేదా? నిన్న సాయం కాలమే ఇవ్వమన్నాను.

బుద్ధా: నిన్న రెండు పెర్సనల్ క్లెయిమ్స్ కేసులు చూస్తూండి పోయాను, సార్!

ఆంజ: ( నుదురు కొట్టుకుంటూ ) అదే, అదే! ఏది ముఖ్యమో ఆ పని మట్టుకు చెయ్యవు. ఆఫీసు అన్న దానికి స్టేటుమెంట్లు అనేవి పంచ ప్రాణాలు అని చెప్పానా, లేదా. . .అహా చెప్పానా, లేదా?

బుద్ధా: ఉద్యోగపర్వం, ఓల్డ్ ఎడిషన్, రెండో అధ్యాయం —అయిదో ఆర్టికల్ కింద, ఫుట్ నోట్స్‌లో అలా ఉందని మీరు చెప్పారు, సార్!

ఆంజ: చెపితే! ఇప్పు డిదేమిటి! ఆ ఫైళ్ళు అలా పక్కకు పెట్టి, ముందు ఈ స్టేటుమెంట్లు ఈ రోజే పోస్టు అయ్యేట్లు చూడు! ఇలా చూడు, అవతారం! ఇలా ఫైల్సో, ఫైల్సో అని వాటి మీద పడి చస్తూంటే నీ గతి... ఇహ ఇహ ... ఈ గుమాస్తా గతే! ఆఁ మరిచా! నీ సీటు అరియర్ రిపోర్టు నిన్ననే ఇస్తానన్నావు! ఏదీ?

( బుద్ధావతారం టేబిల్ డ్రాయర్ తెరిచి, అరియర్ రిపోర్ట్ కాగితం తెచ్చి ఇస్తాడు. )

ఆంజ: ( కాగితాన్ని తేరిపార చూస్తూ ) ఏమిటీ! 139-నూటముప్ఫయితొమ్మిది పేపర్లే పెండింగు.

బుద్ధా: అవును, సార్, కరెక్టుగా 139 ఉన్నాయి. కానీ, లోకనాథం కన్న తక్కువే ఉన్నాయి, సార్! వాడి సీట్లో కిలోల లెక్కలో పేపర్లు ఉన్నాయి, సార్!

ఆంజ: ( గద్దిస్తూ ) ఊఁ! నాకు తెలుసు లేవయ్యా! ఇదిగో. ఇలా రా! నిన్నే! ముందు ఈ నూట ముప్ఫయితొమ్మిది అనే అంకెలో తొమ్మిది కొట్టేసేయ్! ఏమిటి? నా ముఖం చూస్తావు? నిన్నే. తొమ్మిది అంకె కొట్టెయ్య వయ్యా?

బుద్ధా: ( అమాయకంగా ) కరెక్టుగా లెక్క పెట్టాను, సార్! పోయిన వారం ఓపెనింగ్ 160, ఈ వారం వచ్చినవి 159, డిస్పోజల్ 180. మిగిలిన పెండింగ్ పేపర్లు 139 మీ సాక్షిగా సార్! చాలా పేపర్లు డిస్పోజ్ చేశాను, సార్. . .!

ఆంజ: ( నుదురు కొట్టుకుంటూ ) అయ్యో! అయ్యో! నీ కెలా చెప్పాలయ్యా? ఏక్చువల్‌గా నూట ముప్ఫయితొమ్మిది ఉండవచ్చు. నేను కాదనను. కానీ, మనం పైవాళ్ళకు రిపోర్టులో చూపించాల్సింది పదమూడేనయ్యా! అది ప్రతి ఆఫీసులో రివాజు! ఊఁ 139 లో 9 కొట్టేసేయ్.

( లోకనాథం లోనికి వచ్చి తమాషాగా చూస్తూ )

లోక: అవును, ప్రసాదం! నీవు జూనియర్‌వు. ఇంకా ఉద్యోగపర్వం పూర్తిగా చదవ లేదు. ఉద్యోగపర్వం ఓల్డ్ ఎడిషన్ 6 అధ్యాయం, ఆరవై ఆరో ఆర్టికల్ కింద, 'పెండింగ్ పేపర్లు' అనగా 'పది పర్సెంటు డిస్కౌంటులో చూపించ బడునవి' అని ఉంది! అంటే నీ టేబిల్ డ్రాయర్లో మూడు వందలు ఉంటే, చూపించేది ముప్ఫయి మట్టుకే! అదే మన కాలం డిస్కౌంటు! అంతేనా, మాస్టారూ!

బుద్ధా: అది చాలా మోసం, సార్! తప్పుడు లెక్కలు ఇవ్వటం చాలా తప్పు, సార్!

ఆంజ: నాకు తెలుసులేవయ్యా! ముందు ఆ తొమ్మిది అంకె కొట్టేసేయ్!

( బుద్ధావతారం అంకెను కొట్టేస్తూంటాడు. )

ఆంజ: ఇదే బాగా కొట్టేసేయ్. మాదు ప్రసాదం బాబూ, ఇప్పుడు అఫిషియల్‌గా నీ సీట్లో పెండింగు పేపర్లు పదమూడు.

బుద్ధా: కాదు, సార్, 139 ... కరెక్టుగా 139.

ఆంజ: 139 కాదయ్యా! రిపోర్టులో 13 ఉన్నాయి. అదే కరెక్ట్ ఫిగర్.

బుద్ధా: అది చాలా మోసం, సార్! 139 ...

ఆంజ: అయ్యో, పదమూడే నయ్యా!

బుద్ధా: ఉహూఁ! 139.

( అంటూ వాదించుకొంటూండగా, బూట్ల చప్పుడు చేసుకొంటూ బ్రీఫ్ కేస్‌తో ఆఫీసర్ చక్రపాణి వస్తాడు. )

చక్ర: వాట్ ఈజ్ దిస్? వాట్ హాజ్ హాపెండ్?

ఆంజ: ( ఉలిక్కిపడి ) గుడ్ మార్నింగ్, సర్! మన ప్రసాదం సీట్లో పెండింగు పేపర్లు పద మూడు ఉన్నాయి.


బుద్ధా: కాదు, సార్, నూట ముప్ఫయి తొమ్మిది ఉన్నాయి.

ఆంజ: ష్.. అదే, అదే ... పోయిన వారం 139 ఉన్నాయి. ఈ వారం 13 ఉన్నాయి. వచ్చే వారానికి ఈ 13 కూడా పెండింగు ఉండ వద్దా, అరియర్ రిపోర్టు అద్దంలా ఉండాలి అంటున్నాను, సార్!

చక్ర: ఆల్‌రైట్! ఆల్‌రైట్! కానీ, నాకీ రిపోర్టుల పైన అంత నమ్మకం లేదు. నాకు కావలసింది పని! సిన్సియర్‌గా పనిచేస్తే చాలు. ఆఫీస్ అన్న తర్వాత పేపర్సు ... పెండింగ్ అంటూ ఉండకతప్పదు... పది, పదమూడు పేపర్లు పెండింగ్ ఉంటే, ఐ వోంట్ మైండ్! ప్లీజ్ కారీ ఆన్!


( చకచక లోనికి వెళ్ళిపోతాడు. చక్రపాణి వెళ్ళగానే, ఆంజనేయులు ఎక్కడ లేని హడావుడి కనపరుస్తూ )

ఆంజ: ( పెద్దగా ) లోకనాథం! నిన్న వచ్చిన టిక్కెట్లను చెక్ అప్ చేసి ఆఫీసర్‌గారికి పంపండి.







మరిచా— పే ఫిక్సేషన్ కేసును కూడా సెటిల్ చెయ్యండి. పెర్సనల్ క్లెయిమ్స్‌ను ఏ పరిస్థితుల్లోనూ డిలే చెయ్యకూడదు.

లోక : ( ఫైలు చూసుకొంటూ మెల్లగా ) ఆఫీసర్ వచ్చాడుగా, ఇక దున్నేస్తాడయ్యా!! ( లోపల్నుంచి చక్రపాణి కాలింగ్ బెల్ నొక్కుతాడు.

ఆంజ: ( 'శ్రీ వెంకటాచలపతీ!'అంటూ లేచి లోపలికి వెళతాడు. )

చక్ర : ( ఆంజనేయుల్ని తేరిపార చూస్తూ ) మీరు హెడ్ క్లర్క్ అనుకొంటాను.

ఆంజ : హి...హి ... హి... !!( నవ్వు ఒలకబోస్తాడు.)

చక్ర : ( తాపీగా ) చూడండి! ఈ బెల్ నొక్కితే రావలసింది ప్యూను అని మీకు తెలుసను కొంటాను.

ఆంజ : ( వ్యంగ్యంగా నవ్వుతూ ) హి ... హి ... హి ... ఈ కాలం ఉద్యోగ పర్వంలో ప్యూను బెల్ కొడితే మేం వెళ్ళాలి, సార్! హి హి హి...

చక్ర : ( విసుగ్గా ) స్టాప్ ఇట్! దట్ షోస్ యువర్ ఇనెఫిషియన్సీ! ప్యూన్ పన్నీరుదా సెక్కడ?

ఆంజ : ( నీళ్ళు నములుతూ ) ఆఫీసుకు వెళ్ళాడు, సార్!

చక్ర : ఆఫీసుకా? ఏ ఆఫీసుకు?

( బుద్ధావతారం ఫైలు నొకదాన్ని లోనికితెస్తూ )

బుద్ధా : బుకింగ్ ఆఫీసుకు, సార్!! సినిమా టిక్కెట్లు రెండు ఆంజనేయులు మాస్టారికి రిజర్వు చేసుకొని రావాలి. క్యూలో నిలుచోవాలి, ఆఫీసుకు ఆలస్యం అవుతుందని నాకు కనబడి చెప్పాడు, సార్!

చక్ర : [illegible]!! ( ఆంజనేయుల్ని చూస్తూ ) ఎవరా! మిమ్మల్నే?

ఆంజ : మ్య — మ్య ... మ్య ...! మా అమ్మగారూ, నాన్నగారూ ఊరునుంచి వచ్చారు ... వారు సినిమా చూడాలంటేమో ... అందుకని ...

చక్ర : [illegible] బుకింగ్ ఆఫీసుకు పంపారన్న మాటే. [illegible] వార్నింగ్... [illegible] మీరు చెబుతూటారు కాబట్టి, వాళ్ళు బెల్ నొక్కుతుంటారు? మీరు వెళుతూంటారు.

ఆంజ : చిత్రం. చిత్రం ...!!

చక్ర : ఊఁ... ఆక్నాలెంట్‌గా రొచ్చారా?

ఆంజ : మీ నాన్నగారేనా, సార్?

చక్ర : ( కటువుగా ) ఆక్నాలెంట్‌గా రొచ్చారా?అని అంటున్నాను. ఆన్సర్ ది క్వెశ్చన్!

ఆంజ : మ్య ... మ్య ... వారింకా వచ్చినట్లు లేదండీ.

చక్ర : దటీజ్ ఆల్‌రైట్. యు కెన్ గో. మీరు వెళ్ళవచ్చు.

( ఆంజనేయులు లూజ్ పాంటు పైకి లాక్కొంటూ ఆఫీసు రూమ్‌లోనికి వచ్చి కుర్చీలో జేరగిలబడతాడు... అంతలోనే ప్యూన్ పన్నీరుదాస్ వచ్చి, ... )


పన్నీర్ : ( పెద్దగా ) అబ్బబ్బ! ఏం క్యూ రా, బాబూ? ఆంజనేయులుసార్! 3—00 రూపాయల టిక్కెట్లు చిక్కలేదు ... ( చెప్పబో తుండగా, ఆంజనేయులు వాడి నోరునొక్కి చక్రపాణి గదివేపు చూపిస్తాడు. పన్నీర్‌దాస్ తగ్గి, రహస్యంగా ఏదో చెప్పి డబ్బులు ఇచ్చేస్తాడు ... )


( చౌదరిగారు హడావుడిగా ప్రవేశిస్తాడు. సిల్కు లాల్చీ, పంచె కుచ్చెళ్ళు లాల్చీ జేబీలో దెక్కుకొని ఉంటాడు. పైన కండువా నేల వరకూ జీరాడుతూంటుంది. సిగరెట్టు పీలుస్తూనే లోనికి వస్తాడు ... అందరూ చూసీ చూడనట్లు, తమ పనుల్లో తాము ఉంటారు. చౌదరి తను వచ్చినట్లు పాడి దగ్గు దగ్గుతాడు. )


(సశేషం)


వింత కుండ

చిత్రం— జి. మధుకరరావు ( గుంటూరు — 2 )



# ఉద్యోగ పర్వం

**(క్రిందటి సంచిక తరువాయి)**

**అంజ : టీ తాగాలంటే రండి, రండి...**

**చౌదరి :** ఏమయ్యో, ఆంజనేయులూ! గేటు దగ్గర నాయినాక్ నిరాపాటికి హఠాత్తుగా అదేం తెగులు వొచ్చింది! మొన్నటిదాక గేటు దగ్గరకు నేను రాగానే, గుంజీలు తీసి, గుమ్మందాకా వచ్చి వదిలి పెట్టేవోడు, ఈ రోజు టపీమని పాయింట్ మార్చి, "లోనికి పోను ఈల్లేదు" అంటూ పీనుగులా నిలుక్కుపోయా డేమిటి?

అంజ : మొన్నటిలాగా నిన్న లేదు, నిన్నటిలాగా ఈ రోజు లేదు కదా, సార్! రోజులు మారు తున్నాయి.

చౌదరి : అయితే? పాయింట్లు మార్చేయటమేనా! అంతగా ఇచ్చే మామూలు సాలకుంటే మరో రూపాయి అడగాలేకాని, ఇదేం మంచి యవహారం కాదు!! ఆ ...

(సిగరెట్టు కొన కొరికి ఉమ్మివ ఉమ్మేడు.)

అంజ : ( మెల్లగా ) రోజులు మారాయి, చౌదరి గారూ! ... ఆ పాత కథలు మరిచిపోవాలి.

చౌదరి : అంటే ...

లోక : ( తల ఎత్తకుండా, ఫైలు చూస్తూనే ) మినిస్టరు గారి బామ్మర్దినని బెదిరించే కాలం పోయింది! ఉద్యోగపర్వం రివైజ్డ్ ఎడిషన్ వచ్చింది అంటున్నారు ...

చౌదరి : ఏంటయ్యో, లోకనాథం, నీవు చెప్పేది! అంటే ... అంటే ...

అంజ : చౌదరిగారూ! ఆఫీసరుగారు లోపల ఉన్నారు. వారితో మాట్లాడండి.

చౌదరి : ఆ విషయం తెలుసులేవయ్యో ...

( బుద్ధావతారం దగ్గరకు వచ్చి )

చౌదరి : నూడు, ప్రసాదం బాబూ! నా బిల్లు తాలూకు ఫైలు ...

బుద్ధా : ( గోడవైపుకి చూపిస్తూ ) "టాక్ లెస్, వర్క్ మోర్!"

చౌదరి : అరె! అరె!! మొన్నటిదాక నేను రాగానే అందరూ బెల్లం చుట్టూ మూగే ఈగల్లా మూగి నచ్చేవోళ్ళు. ఇదేంటి? నలవపెట్టిన ఇస్త్రీ గుడ్డల్లా నిలుక్కుపో తున్నారు ఈ రోజు ...

లోక : లోపల కొత్త ఆఫీసరుగా రున్నారు. వెళ్ళండి. మిమ్మల్ని స్పెషల్‌గా నలవ పెట్టి ఇస్త్రీ చేస్తాడు! వెళ్ళండి.

**చౌదరి :** వెళతాను! నాకేం ... పాయింటుపై నిలబడే వాణ్ణి! నాకేం భయమా?

( లోనికి వెళతాడు. ఫైలు చూస్తు కొంటున్న చక్రపాణి చూడడు. చౌదరి ఇబ్బందిగా నిలబడి, పొడి దగ్గు దగ్గుతాడు. చక్రపాణి తల ఎత్తి ... తాపీగా చూస్తాడు. )

చౌదరి : నమస్కారం, సార్! నాపేరు చౌదరి అంటారు.

చక్ర : ఓహో, అలాగా! నమస్కారం. కూర్చోండి.

చౌదరి : నా పేరు మీకు తెలిసే ఉంటుంది. మీ బిల్డింగ్స్ కంట్రాక్టర్ని ... పాయింట్‌గా చెప్పుకోవాలంటే, ఈ పక్క గవర్నమెంట్ బిల్డింగ్స్ చేసే కంట్రాక్టర్ని నే నొక్కణ్ణే.

చక్ర : ఓ...ఐ సీ! మంచిది. ఏమిటిలా వచ్చారు? ఏమైనా పని ఉందా?

చౌదరి : పనులేం కానీ, మా పనులెప్పుడూ ఉంటాయి. ఇంతకూ మీరు మా అయ్యంగారు సార్ **కుమారుడని విన్నాను. చాలా సంతోషంగా** ఉంది, సార్!

చక్ర : ( ఇబ్బందిగా ఫీల్ అవుతూ ) మీరు వచ్చిన పని చెపితే మంచిదనుకొంటాను.

చౌదరి : పాయింటుకు వస్తే, మీ ఫాదర్ అయ్యంగారు సార్‌కు నేను చాలా కావాల్సిన వాణ్ణి.

చక్ర : ( కొంచెం విసుగ్గా ) చూడండి! ఏమీ అనుకోక పోతే మీరు వచ్చిన పని ఏదైనా ఉంటే సూటిగా చెప్పండి.

చౌదరి : ( షాక్‌తిని, తమాయించుకొంటూ ) సరే, పాయింటుగానే చెబుతాను. నా కాంట్రాక్టు ఫైనల్ బిల్లు 15 వేలు చిల్లరది ... మీ ఆఫీసులో ఇరుక్కు పోయింది ...

చక్ర : ఓ ... ఐ సీ!

చౌదరి : 14 బిల్డింగ్స్ అన్నీ పూర్తిచేసి, మీకు హాండోవర్ చేసి రెండు నెలలైంది.

చక్ర : ఉహూ. అలాగా?

చౌదరి : మీ ఫాదర్ గారు... అదే ... అక్కౌంటెంట్ అయ్యంగారు సార్ కూడా బిల్లుల్ని తనిఖీ చేస్తున్నాం, వారం రోజుల తర్వాత రమ్మ న్నారు ...

చక్ర : ( స్టాండ్‌లోని పెన్సిల్ తీసుకొని వ్రాస్తూ ) ఊఁ. తర్వాత ...

**సి. పి. ఆర్. రెడ్డి**

చౌదరి : ప్రస్తుతం ఆ ఫైలు తమ దగ్గరకు వచ్చిం దని తెలిసింది.

చక్ర : అవును ... వచ్చింది.

చౌదరి : కొంచెం తమరు ఆ బిల్లును ... ( నీళ్ళు నములుతాడు ) డబ్బుతో చాలా ఇబ్బందుల్లో ఉన్నాను. అసలు పాయింటుకు వస్తే, డబ్బు రోలింగ్ అవుతుంటేనే మేము మనుషులం. పాయింట్లకు డబ్బుతో జాయింట్లు వేస్తేనే కాలం ఇది ...

చక్ర : ( తాపీగా ) చూడండి, చౌదరిగారూ! మీ ఫైనల్ బిల్లు పాసు కావడానికి మరి కొంత కాలం పట్టుతుంది.

చౌదరి : అయ్యో, యాదగిరి స్వామీ! మీ రలా అంటే మునిగిపోతాను, సార్! ఇప్పటికే రెండు నెలలైంది ...

చక్ర : సారీ, చౌదరిగారూ! మీరు కట్టించిన బిల్డింగ్స్ బీటలు ఇచ్చాయనే విషయం మీకు తెలుసు. ఆఫ్‌కోర్స్, కనబడకుండా ప్లాస్టర్ చేశారనుకో.

**చౌదరి :** ఎండాకాలం కదూ, సార్? పాయింటుకు వస్తే, కొత్తగా కట్టిన బిల్డింగ్స్‌లో చిన్న బీటలు కనబడటం మామూలే. ఈ జిల్లా హోల్ మొత్తంమీద హరిజన కాలనీ లన్నీ కంట్రాక్టు చేశాను. వందల ఇళ్ళు కట్టాను.

చక్ర : కావచ్చు. ఈ విషయంలో మట్టుకు రూట్ వైన బిల్డింగ్స్ అన్నీ మరో మారు తనిఖీ చేసికానీ, మీ బిల్లు సెటిల్ చేయడానికి వీలుపడదు.

చౌదరి : ఇది చాలా అన్యాయం, సార్.

చక్ర : అన్యాయం అనే పదానికి అర్థం మనుషుల్ని బట్టి మారుతూ ఉంటుంది.

చౌదరి : అంతేనా? మరోమారు పాయింటుపై నిలబడి అడుగుతున్నాను—నా బిల్లు విషయం అంతేనా?

చక్ర : మరల మరల చెప్పటం నా తత్త్వం కాదు ఇట్ ఈజ్ నాట్ మై హాబిట్. ఎంత తొందరగా వీలైతే అంత త్వరగా మీ బిల్ సెటిల్ చేస్తాం.

చౌదరి : అంతేనా?

చక్ర : అంతే! దటీజ్ ఆల్. ఆఁ. మరిచా. కాఫీ తాగుతారా?

చౌదరి: ( తనలో ) తాపించావుగా చాలు! ( పైకి ) అబ్బే, అక్కరలేదు! సిగరెట్టు మాత్రం కొంటాను.

చక్ర : విక్టేపంగా!!

చౌదరి : ( సిగరెట్టు ముట్టించుకొని, అగ్గిపుల్ల ఆర్పుతూ ) ఓ చిన్న మాట. అదే ఒక సింగిల్ పాయింటు.

చక్ర : ( ఫైలు చూసుకొంటూ ) మరల ఆ విషయానికే వస్తున్నారు.

చౌదరి : ( పొగ వదులుతూ ) ఇప్పుడు నేను చెప్పబోయేది మరో విషయం ...

చక్ర : ఏమిటి?

చౌదరి : అదే! సింగిల్ పాయింట్‌కు డబుల్ జాయింటుగా ... మీ విషయం!

చక్ర : ( ఆశ్చర్యపోతూ ) నా ... నా ... విషయమా?

చౌదరి : నీ ఒక్కని విషయం కాదు, సార్! అందుకే డబుల్ జాయింటు అన్నాను. అదే మీ ... మీ విషయం...

చక్ర : ( ఆశ్చర్యపోతూ ) ఏమిటీ మీరు మాట్లాడేది?

చౌదరి : ( గుమ్మంవైపు చూస్తూ, రహస్యంగా ) మీ ఫాదర్‌గారు, అదే అయ్యంగారు సార్, నాలుగు నెలల క్రితం నాలుగు వేలు తీసుకొన్నారు. ఆ పాయింట్ నీకు తెలుసనుకొన్నాను.

చక్ర : ( నిప్పు తొక్కినట్లు ఉలిక్కిపడి లేస్తూ ) చౌదరిగారూ! ప్లీజ్ ... లేవండి. ఊఁ. వెళ్ళండి. ప్లీజ్ మేక్ ఎ మూవ్!

చౌదరి : ( ఉస్సురుమంటూ లేస్తూ, నింపాదిగా ) ఊఁ. సరే, నీ ఇష్టం! నిజం చెప్పడం దేనికైనా మంచిదని ముందుగానే చెప్పాను. పాయింటుపై నిలబడేవాణ్ణి.

చక్ర : ( ముఖం కందగడ్డలా చేసుకొని వణికిపోతూ ) మా నాన్న ఎవరో తెలుసా? 'టైగర్ అయ్యంగార్'—నిప్పులాంటి మనిషి.

చౌదరి : ( వెళుతూ ) నిప్పో, ఉప్పో నాకు తెలియదు కానీ, నాలుగువేలు మటుకు నిజం! కావాలంటే నీవే అడిగి తెలుసుకో. ఆ దేవుడో అన్నాడు—"ఉప్పుకప్పురంబు చూడచూడ ఒకలాగే ఉంటాయి ..." వస్తా!

చక్ర: ( చౌదరి వెళ్ళగానే, చక్రపాణి బెల్ నొక్కుతాడు ... ప్యూన్ రాగానే) అక్కౌంటెంట్ గారు వచ్చారా?

పన్నీర్ : రాలేదు, సార్.

చక్ర : ( వాచీ చూసుకుంటూ ) ఆల్‌రైట్! హెడ్ క్లర్కుగారిని పిలువు.

( పన్నీరుదాసు వెళ్ళి, ఆంజనేయులుకు లోనికి వెళ్ళమన్నట్లు సైగ చేస్తాడు... 'శ్రీ వెంకటాచలపతీ' అంటూ లేచి లోనికి వెళతాడు. )

చక్ర : అక్కౌంటెంట్ గారు రాలేదా?

ఆంజ : అయ్యంగారు సారేనా? రెండు రోజుల్నుంచి రావటం లేదండి.

చక్ర : లీవ్ అప్లికేషన్ ఏమైనా పంపారా?

ఆంజ : లేదు, సార్!

చక్ర : ఈజిట్?

( ప్యూను పన్నీర్‌దాస్ కారియర్ ఒకదాన్ని తెస్తాడు. )

చక్ర : ఏమిటి? ఎవరు తెచ్చారు దీన్ని?

పన్నీరు : అయ్యంగారు సార్ వచ్చారు, సార్! ఇంటి దగ్గర్నుంచి మీకు తెచ్చారు. పనిమనిషి ఇంట్లో ఈ రోజు రాలేదట ...

చక్ర : ఊఁ. అక్కడ పెట్టు ...

( లోపల్నుంచి అయ్యంగారు దగ్గుతూండటం వినిపిస్తూంటుంది. )

చక్ర : ( పన్నీర్‌దాస్‌తో ) వెళ్ళి అక్కౌంటెంట్‌గారిని ఇలా రమ్మని చెప్పు... ( ఆంజనేయులుతో ) మీరు వెళ్ళవచ్చు.

( ఇద్దరూ వెళతారు.

( కొద్దిసేపటికి, అయ్యంగారు దగ్గుతూ లోనుంచి ఆఫీసు రూమ్‌లోనికి వస్తాడు. పంచెలో టక్ చేసిన ముతక ఖద్దరు చొక్కా, పంచెపై బెల్టు, పెద్దగా చుట్టిన తలపాగా, నొసటిపై తిరుమార్ణం. చూడటానికి నిజంగా టైగర్‌లా ఉంటాడు. నేరుగా, హుందాగా చక్రపాణి గదిలోనికి వెళతాడు. చక్రపాణి లేచి నిలుచుని, మరల కూర్చుంటాడు. )

అయ్యం : గుడ్ మార్నింగ్!

చక్ర : గుడ్ మార్నింగ్ ... అలా కూర్చోండి.

( అయ్యంగారు కుర్చీలో కూర్చోగానే దగ్గు పొర వస్తుంది. చక్రపాణి పర్సు తీసి, దానిలోని దగ్గుమందు బిళ్ళను ఇస్తాడు. వెళ్ళి తానే స్వయంగా మంచినీళ్ళు గ్లాసులో తెచ్చి ఇస్తాడు. అయ్యంగారు మందు బిళ్ళను వేసుకొని ... )

అయ్యం : ( గొంతు సవరించుకొంటూ ) థాంక్ యు! ఎందుకో పిలిపించారట!

చక్ర : మీరు రెండు రోజుల్నుంచి ఆఫీసుకు రావడం లేదట.

అయ్యం : అవును! ఒంట్లో బాగుండటం లేదు.

చక్ర : కానీ, లీవు అప్లికేషన్ పంపించలేదని తెలిసింది.

అయ్యం : ( సీరియస్‌గా ) నో ... నో ...! మొన్ననే లీవ్ లెటర్ పోస్టు చేశాను.

చక్ర : [illegible], ఆల్‌రైట్!

అయ్యం : ఈ రోజు కూడా ప్రొద్దుట బ్రెడ్‌కు [illegible] పోయాను. హాఫ్ డే సి. ఎల్. పెట్టుకున్నాను. ( లేవబోతాడు. )

చక్ర : కూర్చోండి. ( సంశయిస్తూ ) మీరు ఏమీ అనుకోకపోతే మరో విషయం .

అయ్యం : ఊఁ... చెప్పండి.

చక్ర : ( పేపర్ వెయిట్‌ను తిప్పుతూ ) మీ పై చిన్న ఎలిగేషన్ వచ్చింది.

అయ్యం : ( చివుక్కున లేస్తూ ) నాపై ... నాపై.. అలిగేషనా? నో ... నో ...

చక్ర : ( గంభీరంగా ) అవును... మీరు కంట్రాక్టర్ల దగ్గర డబ్బు తీసుకొంటున్నారని తెలిసింది.

అయ్యం : ( ఆవేశంతో ఊగిపోతూ, బిగ్గరగా) చక్రం!

చక్ర : ( చలించకుండా ) ఐ యామ్ ది హెడ్ ఆఫ్ దిస్ ఆఫీస్ అండ్ మై నేమ్ ఈజ్ చక్రపాణి.

అయ్యం : ( తమాయించుకొంటూ ) సారీ, సర్! నా ఇరవై అయిదేళ్ళ సర్వీసులో ఇలాంటి


చదవండి!

మహిళ

సెప్టెంబరు సంచిక

విశేషాలు:—

మాలతీ చందూర్:
శరత్‌బాబు-తెలుగుపాఠకులు

శ్రీమతి కొత్త లక్ష్మీ రఘురాం:
అనాథ-సనాథ

శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి
పరిచయ వ్యాసం

కొండపల్లి బొమ్మలు

బొమ్మల కొలువు తయారీ

మగవారికి సలహా

పాఠకుల సమస్యలకు
డా॥ కృష్ణకుమారి
సమాధానాలు

డి. కామేశ్వరి - [illegible]


[illegible]



వెల: [illegible]

వివరాలకు:

మహిళ, తిరుపతి-517501.




మాటను ఏ ఆఫీసర్ నోట అనిపించుకో లేదు. ఈ రోజు ... నీవు ... సారీ — మీరు అంటున్నారు! ఎంతో ఆనందంగా ఉంది.

చక్ర : సారీ! ఐ నో యువర్ ఫీలింగ్స్! కాని, ఆఫీసర్‌గా నా ధర్మం నేను చెయ్యాలి. మీరు తీసుకొన్నారా, లేదా?

అయ్యం : అందరూ నన్నేమంటారో తెలుసా? టైగర్ అయ్యంగారని అంటారు. ఈ టైగర్ అయ్యంగారు చచ్చేవరకూ టైగరే!

చక్ర : ( కుర్చీలోనుంచి లేచి టేబిల్ పక్కకు వస్తూ ) అఫ్ కోర్స్...అలా గుండాలనే నా కోరిక! కానీ, మీరు ఎవరి దగ్గర డబ్బు తీసుకొన్నారో వారే అయిదు నిమిషాల ముందు, మీరు నిలుచున్నచోటే నిలుచుని చెప్పారు! మీరు తన దగ్గర డబ్బు తీసుకొన్నారని చెప్పాడు.

అయ్యం : నో ... నో ...! ఈ ఇరవై అయిదేళ్ళ సర్వీసులో ఈ చేతికి సిరా మరకలే అంటు కొన్నాయి కానీ, మ రే మరకలూ అంటుకో లేదు!

చక్ర : ( ఓ క్షణం అయ్యంగారి వేపు సూటిగా చూసి ) అయితే, బిల్డింగ్ కంట్రాక్టర్ చౌదరిగారి వద్ద నాలుగు నెలల క్రితం నాలుగు వేలు తీసుకోలేదూ?

అయ్యం : ( ఓ క్షణం స్థాణువులా అయిపోయి తడ బడుతూ ) ఓ ... అదా ...?

చక్ర : తీసుకొన్నారా, లేదా?

అయ్యం : ( నిట్టూరుస్తూ ) అవును. తీసుకొన్నాను. కానీ, నీవు ఊహిస్తున్నట్లు లంచంగా కాదు. అప్పు !... అప్పుగా తీసుకొన్నాను.

చక్ర : ( తెల్లబోతూ ) అప్పా?

అయ్యం : అవును! కావాలంటే ఎంక్వయిరీ చేసుకోండి. బాండు కూడా వ్రాసి ఇచ్చాను.

చక్ర : ఈ జిట్! కాని, గవర్నమెంట్ ఉద్యోగివై ఉండి, అప్పులు చేయడం సి. సి. ఎస్. కాండక్టు రూల్సుకు వ్యతిరేకం అనుకొంటాను.

అయ్యం : ఈ టైగర్ అయ్యంగారు ఇన్ని సంవత్స రాలు ఎవరికీ తల వంచక వచ్చిన జీతంలోనే పిల్లల్ని చదివించాడు. పెద్దవాళ్ళను చేశాడు. కానీ, ఈ కడపటి రోజుల్లో, కూతురు వివాహం జరిపించడంకోసం ...

చక్ర : ( నివ్వెరపోతూ ) అంటే ...?

అయ్యం : నా మూడో కూతురు పెళ్ళి వచ్చే మాసంలో ఉంది. డబ్బుకోసం అన్ని ప్రయత్నాలూ చేశాను. కడకు ... చౌదరిగారి దగ్గర ...

చక్ర : ( తబ్బిబ్బు అవుతూ ) కానీ, నాన్నా, మీరు నాకు ఇంట్లో ఈ విషయం ఒక్కమారైనా...

అయ్యం : సారీ! నే నిప్పుడు సంజాయిషీ ఇస్తున్నది నా ఆఫీసరుతో! ఐ యామ్ నా స్పీకింగ్ టు మై ఆఫీసర్!

చక్ర : ( నిట్టూరుస్తూ ) ఓ! ఐ సీ! ( కణతలు పట్టుకొని, నీరసంగా ) ఆల్‌రైట్! మీరు వెళ్ళవచ్చు.

( అయ్యంగారు వెళ్ళిపోతాడు. )

చక్ర : ( విసుగ్గా రిసీవర్ అందుకొంటూ ) ఎస్ ... చక్రపాణి స్పీకింగ్ ...

చౌదరి గొంతు: అయ్యయ్యో! తమరా! నేనే, సార్, చౌదర్ని అయ్యంగారు సార్ ... అదే మీ ఫాదర్ గారు వచ్చారా?

చక్ర : అక్కౌంటెంట్‌గారేనా? ఆఁ. వచ్చారు.

చౌదరి: వారితో మాట్లాడాలి. పిలిపిస్తారా?

చక్ర: సారీ! వారు పనిలో ఉన్నారు. పిలిపించేందుకు వీలు పడదు.




చౌదరి: అయితే, అదీ ఒకందుకు మంచిదే. మనమే పాయింటుగా మాట్లాడుకోవచ్చు.

చక్ర: ఏమిటే మీ రవేది?

చౌదరి: ఆదే! మీ ఫాదర్‌గారి కిచ్చిన నాలుగు వేలూ రేపొద్దుటలోగా కావాలి.

చక్ర: ఆ విషయం వారి ఇంటికి వెళ్ళి అడగండి.

చౌదరి: చూడయ్యా, చక్రపాణీ. ముసుగులో గుద్దులాట ఎందుకు? మీ ఫాదర్ అయ్యంగారు అర్జంటుగా అంత డబ్బు ఇవ్వలేడు.

చక్ర: అయితే?

చౌదరి: ఆదే ఈ పాయింటుకు నా బిల్లు విషయం జాయింట్ చేస్తే. . .

చక్ర: ( కటువుగా ) చౌదరిగారూ! మీ రెవరితో మాట్లాడుతున్నారో తెలుసా?

చౌదరి: తెలుసులేవయ్యా! అయ్యంగారి కొడుకుతో మాట్లాడుతున్నాను. ఇదిగో, ఒకే పాయింటు. నా బిల్లు రేపు పొద్దుటలోగా సెటిల్ చేసేస్తానా ఇస్తావా సరే సరి, లేదా నాలుగు వేల కోసం రేపు పొద్దుటలోగా లాయర్ నోటీసు మీ ఫాదర్ కొకటి, ఆయన కొడుకుగా నీ కొకటి వే పించవలసి వస్తుంది. నీవు పాయింటుపై ఉంటావో, జాయింటుకు వస్తావో ఆలోచించుకో. . .

చక్ర: ( తగ్గుతూ ) ఆల్‌రైట్! రాత్రికి రండి. మీ నాలుగు వేలూ ఇచ్చి వేస్తాను! ( రిసీవర్ పెట్టేస్తాడు. )

( ఫోన్ డయల్ చేస్తాడు. )

చక్ర: ( ఫోనులో ) సునీతయేనా? నేనే. పక్కను అమ్మ కానీ, ఎవరు కానీ ఉన్నారా? లేరు! సరే... నీవు నీ రాళ్ళ నెక్లేసు తీసుకుని, సాయంకాలం తేజ్‌మల్ షాపుకు వచ్చేయ్. సునీతా! విన్నే వింటున్నావా? ఇంట్లో అమ్మకు కానీ, ఎవరికి కానీ చెప్పొద్దు. గుడ్! ఆఁ ఆఁ నాన్నగారు ఇంతకు ముందే వచ్చారు. సరే, సరే! నెక్లేస్ తీసుకుని సరాసరి షాపుకు వచ్చేసేయ్. ఆఁ మరలా చెపుతాను! వెరీ గుడ్! సరే!

( రిసీవర్ పెట్టేస్తాడు. )

( గది వెలుపల బుద్ధావతారం తచ్చాడుతున్నాడు. )

చక్ర: ఎస్! కమిన్!

( బుద్ధావతారం ఫైలు ఒకదాన్ని తీసుకుని వస్తాడు. )

చక్ర: టేక్ యువర్ సీట్! ఏమిటి?

బుద్ధా: అయ్యంగారి పెన్షన్ కేస్, సర్! మొన్న మీరు అడిగారుగా?

చక్ర: ఓ! మిసెస్ రత్నం టెలిగ్రామ్ ఇచ్చింది. లెట్ మి సీ ది కేస్! ( ఫైల్‌ను తీసుకుని పేపర్లు తిప్పుతాడు. )

చక్ర: ఆఫీసర్ రిటైర్ అయిందెప్పుడు?

బుద్ధా: ఫోర్త్ మే 1975, సార్!

చక్ర: ఈ రోజు తేది ఎంత?

బుద్ధా: ఫోర్త్ మే 1976, సార్!

చక్ర: ఎగ్జాక్ట్‌లీ వన్ ఇయర్. ఒక్క ఏడాది పెన్షన్ కేసు సెటిల్ చేయలేదు. అవునా?

బుద్ధా: ప్రొవిజనల్ పెన్షన్ ఇచ్చాము, సార్!
చక్ర: ఐ సే ఆన్సర్ టు మై క్వెశ్చన్!
బుద్ధా: ( కంగారుగా ) ఎస్, సర్!
చక్ర: పెన్షన్ కేసును ఒక ఏడాది దాటినా ఎందుకు సెటిల్ చేయలేదు అని అడుగుతున్నాను.
బుద్ధా: ( మరింత కంగారుగా ) నో, సర్!
చక్ర: వై నో?
బుద్ధా: ఎస్ సర్!
చక్ర ( ఫైలు టేబిల్ పై విసురుగా పెట్టుతూ ) డామిట్! ఎస్, నో అంటున్నా తెలియదా. . .
బుద్ధా: ఎస్ సర్!
చక్ర: కాల్ దట్ అక్కౌంటెంట్! అక్కౌంటెంట్‌గారిని పిలువ్!
బుద్ధా: ఎస్, సర్!

( వెలుపలికి వచ్చి అయ్యంగారు రూము లోనికి వెళతాడు. అయ్యంగారు, బుద్ధావతారం కలిసి చక్రపాణి గదిలోనికి తిరిగి వస్తారు. )

చక్ర: ప్లీజ్ టేక్ యువర్ సీట్స్! కూర్చోండి.
అయ్యం: థాంక్ యు! ( కాని కుర్చీలో కూర్చోడు. ) చెప్పండి.
చక్ర: ఈ పెన్షన్ కేసు ఒక సంవత్సరం డిలే అయింది.
అయ్యం: రాజరత్నంగారి కేసేనా! అవును. సర్వీసు వెరిఫికేషన్ మెమో ఇంకా ఒక ఆఫీసునుంచి రాలేదు. నిన్నకూడా రిమైండర్ ఇచ్చాము.
చక్ర: కాని, అవన్నీ ముందుగానే చూసుకోవలసిన విషయాలు. మీరు పెన్షన్ ఇచ్చే లోగానే రాజరత్నంగారుకూడా చనిపోయారు.
బుద్ధా: రాజరత్నంగారు బ్లడ్ ప్రెజర్ పేషెంటు, సార్!
చక్ర: ( గద్దిస్తూ ) స్టాప్ నాన్సెన్స్! ఈ ఫైల్లో మీ కాగితాలకన్న రాజరత్నంగారి రిప్రజెంటేషన్ కాగితాలే ఎక్కువ ఉన్నాయి.
అయ్యం: ఐ యాం వెరీ సారీ! ఈ కేసులో స్పెసిఫికేషన్‌లో కొంత తప్పు ఉంది రూల్సు ప్రకారం. . .
బుద్ధా: రూల్ క్లారిఫికేషన్‌కు ఎ. జి. కి కూడా వ్రాశాము, సార్!
చక్ర: రూల్స్ ఆర్ దేర్. బట్ ఎబో ఆల్ దేరీజ్ ది కేస్ డీలింగ్ విత్ ఎ లైఫ్. జీతం ఎక్కువగా వచ్చేవాళ్ళే అప్పులు చేస్తున్నారు. ఇక జీతం లేక, పెన్షన్ రాక వాళ్ళేం చేయాలి? నో! ది కేస్ ఈజ్ వెరీ బాడ్లీ డిలేడ్. మిస్టర్ ప్రసాదం! ఐ వాంట్ యువర్ ఎక్స్‌ప్లనేషన్ ఫర్ ది డిలే!
అయ్యం: చూడండి! ఈ కేసు డిలే అయిందని, ఇఫ్ యు ఫీల్ లైక్ దట్, మీ రలా భావిస్తే, హెడ్ ఆఫ్ ది సెక్షన్‌గా, ఆలస్యానికి నేను బాధ్యుడను. ఐ యాం రెస్పాన్సిబుల్! ఆలస్యానికి సంజాయిషీ ఇవ్వవలసింది ఈ అబ్బాయి కాదు; నేను! ఎక్స్‌ప్లనేషన్ నేను వ్రాసి ఇస్తాను.
చక్ర: దెన్ ఆల్‌రైట్! లీవ్ ది ఫైల్ టు మి!

( అయ్యంగారు, బుద్ధావతారం వెళతారు. వెళ్ళగానే చక్రపాణి బెల్ నొక్కుతాడు. ప్యూన్ రాగానే ... )

చక్ర: ( చీటీలో ఏదో వ్రాసి ఇస్తూ ) ఈ ఫైలును హెడ్ క్లర్క్‌ను అడిగి తేపో...!

( ప్యూను వెళ్ళి అంజనేయులుకు చీటీ చూపగానే నివ్వెరపోయి, 'రామచంద్రప్రభూ!' అంటూ లేచి లోనికి వెళ్ళి, ఓ ఫైలును తెచ్చి ఇస్తాడు. ప్యూను వెళ్ళి చక్రపాణికి ఇస్తాడు. )

లోక: ఏమిటి, సార్, అంత రహస్యం?
అంజ: మీకు ప్రమోషన్ ఇస్తున్నారయ్యా?
లోక: మా బడాచెస్త్ గాళ్ళకు ప్రమోషన్ ఏమిటి, సార్! సంవత్సరికంగా ఓ ఇంక్రిమెంట్ పారేస్తారు.
అంజ: కాదయ్యా — సి ... ఆర్ ... వ్రాస్తున్నారు.
లోక: సి — ఆర్ —! ( నవ్వుతూ ) అంటే కాన్ఫిడెన్షియల్ రిపోర్టా? అదే, నాకూ బద్ధ విరోధం, సార్! అయినా, మా బడాచెస్త్లకు సీ ఆర్లు ఎలా ఉంటే ఏం, సార్! వండ్లూడే వాడు ప్రమోషన్ వస్తుంది అనుకుంటే ఇప్పట్నుంచే కాకా ఎందుకు?
లోక: అబ్బబ్బా, లోకనాథం, నువ్వు కదిలిస్తే చాలు నయ్యా! ఇలా తెలియక కరుచుకు తింటావు.

( చక్రపాణి బెల్ కొట్టుతాడు. ప్యూన్ వెళ్ళగానే, ఓ ఫైలు కాగితాలు ఇచ్చి )

చక్ర: వెళ్ళి హెడ్‌క్లర్కుకివ్వు. అక్కడే ఉండి టైప్ చేయించుకొని రా!

( ప్యూన్ లోనికి వెళతాడు. )

అంజ: ఏమయ్యా! బుద్ధావతారం! మోషియుస్ని మీద రిపోర్టు ఏం చేశావ్?
బుద్ధా: ( వరధ్యానంగా ) మోషియుస్ని విల్లు, సార్!



అంజ : ( ఉలిక్కిపడి ) ఏమిటీ! ఎఫిషియన్సీ బిల్లా?

బుద్ధా : సారీ, సార్! అన్నీ నిల్ రిపోర్ట్సు పంపిస్తుంటాం కదా, దీన్ని నిల్ రిపోర్టు అనుకొన్నాను! ప్రిపేర్ చేస్తున్నా, సార్! ఓ అయిదు నిమిషాల్లో ఇస్తాను.

అంజ : లోకనాథం! నీ అరియర్ రిపోర్టు?

లోక : అంజనేయులు సర్! మీరు ప్రొద్దున్న 10 గంటల నుంచి ఆ రిపోర్టు, ఈ రిపోర్టు అని మా వెంట బడటంతోనే మీ ప్రొద్దు గడిపేయకుంటే, మీరూ పది బిల్లులు తీసుకొని చెక్ చేయకూడదూ?

అంజ : ఏమిటీ! నేనా ...! పనిచెయ్యాల్నా? నే నెవర్నో తెలుసా? సెక్షన్ సూపర్వైజర్ నయ్యా! అంటే సూపర్వైజ్ చేయాలి. నా డ్యూటీ మీచేత పని చేయించడమే.

చక్ర : ( అప్పుడే వెలుపలికి వచ్చి వింటూ ) నో, మిస్టర్ అంజనేయులూ! సూపర్వైజర్లు, ఆఫీసర్లు అనే వాళ్ళు వేరే ప్రత్యేకమైన తెగ కాదు ... వుయ్ ఆల్ ఆర్ గవర్నమెంట్ సర్వెంట్స్ లైక్ దెమ్! అవసరం వస్తే అందరం కలిసి పనిచేయాలి. లోకనాథం! మీ సీట్లో ఎక్కువ పేపర్సు ఉంటే కొన్ని నాకూ, కొన్ని అంజనేయులు గారికీ ఇవ్వండి.

( ప్యూను టైపు చేసిన కాగితాలు తేగానే తీసుకొని లోనికి వెళతాడు. )

లోక :( ఓ పెండింగ్ పేపర్ల కట్ట అంజనేయులు టేబిల్పై పెడుతూ ) మాస్టారూ! ఈ కట్టలో ముప్పయి ఆరు బిల్లులు ఉన్నాయి. మీరు నాకు రోజూ చెపుతూంటారే, ఆ లెక్క ప్రకారం, మూడు గంటల్లో మీరు పూర్తి చేయాలి! ఆ తర్వాత మీ ఇష్టం...

( వెళ్ళి, తన సీట్లో కూర్చుంటాడు.)

బుద్ధా : బండ్లు ఓడలౌను ... ఓడలు బండ్లవును, విశ్వాభిరామ వినురవేమ.

( అంజనేయులు బుద్ధావతారం వేపు మరమర చూస్తూ, బిల్లును టిక్ పెడుతూ ఉంటాడు. )

( ఆఫీసర్ రూమ్లోనుంచి బెల్ మోగగానే ప్యూన్ వెళ్ళి, ఓ కాగితంతో అంజనేయులు దగ్గరకు వస్తాడు. )

అంజ :( కాగితా న్నందుకొంటూ ఆనందంగా నవ్వి ) బాబూ, బుద్ధావతారం! ఇలా రా ...!

( బుద్ధావతారం వెళతాడు.)

అంజ :( వ్యంగ్యంగా ) చూడు, బాబూ, ఇంతకుముందే ఏ మన్నావు? బండ్లు ఓడలౌతాయా? ఓడలు బండ్లవుతాయా? అవు న్నాయనా? అందుకే ఈ కాగితం ... ఊఁ. అందుకో ...

( కాగితం ఇస్తాడు. )

బుద్ధా : ఏమిటి, సార్, ఇది?

అంజ :( వ్యంగ్యంగా ) కాగితాన్ని ఓ మారు చూడు, నాయనా! ఓ! అద్దాలు లేవు కదూ? చెబుతా విను. పెన్షన్ కేసును మీరు ఓ ఏడాదిపాటు నానేశారట! అందుకని సన్మాన పత్రం ఆఫీసరుగా రిచ్చారు...! అదేనయ్యా ... మెమో ఇచ్చారు. ఊఁ. సంతకం చెయ్యి.

( సంతకం చేసి, కాగితాన్ని తీసుకొని బుద్ధావతారం తన సీటుకు వెళతాడు. )

లోక : సార్ ...( దీర్ఘం తీస్తాడు. )

అంజ : ఏం! నీకూ మెమో కావాల్నా?

లోక : నా కెందుకు, సార్! మీ కెప్పుడు వస్తుందీ అని అడుగుతున్నాను.

అంజ : నాకా?! నా కెందుకూ?

లోక : చిన్నది కూతురు తప్పు చేస్తే, బాధ్యురాలు తల్లి అవునా?

అంజ : అవును.

లోక : భార్య చెడిపోతే, భర్త తప్పు ... అవునా?

అంజ : ఒక విధంగా నిజం!

లోక : అలాగే...గుమాస్తా తప్పుచేస్తే, హెడ్ గుమాస్తాకు కూడా వాత వెయ్యాలి. అవునా?

అంజ : అవును! ( తెప్పరిల్లి ) ఏయ్! ఏయ్! ఏమి టా కారు కూతలు. చాలు చాల్లే ... నో డిసిప్లిన్, నో ఓబెసిన్స్!

( అయ్యంగారు తన గదిలోంచి చక్రపాణి గదిలోనికి ఓ ఫైలు తీసుకొని వెళతాడు. )

చక్ర : మిమ్మల్నే పిలిపించా లనుకొంటున్నాను. కూర్చోండి.

అయ్యం : థాంక్ యు!( కూర్చుంటాడు. )

చక్ర : ( లేచి గది మధ్యకు వెళ్ళి మరో వేపు చూస్తూ నిర్లిప్తంగా ) టేబిల్పై పేపర్ వెయిట్ క్రింద ఓ కాగితం ఉంది తీసుకోండి!

( అయ్యంగారు తీసుకొని చూస్తూ నిట్టూరుస్తారు. )

చక్ర :( సీరియస్గా ) కాగితం చూశారుగా?

అయ్యం : ఎస్, సర్!

చక్ర : పేపర్పై సైన్ చెయ్యండి.

అయ్యం : ఎస్, సర్! ( సంతకం చేసి, కాగితాన్ని తీసుకొని చక్రపాణి దగ్గరకు వెళతాడు. )

అయ్యం : థాంక్ యు, సర్! 25 సంవత్సరాల తరవాత సస్పెన్షన్ ఆర్డరు, మీ చేతుల ద్వార

